మహిళ ఆత్మహత్య

దండేపల్లి, సెప్టెంబర్ 20 : దండేపల్లి మండలం చింతపెల్లి గ్రామానికి చెందిన అప్పని అనూష(27) మానసికస్థితి బాగోలేక బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని ఎస్ఐ ఉదయ్‌కిరణ్, కుటుంబ సభ్యులు తెలిపారు. అనూషకు, లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన అప్పని శ్రీనివాస్‌కు 14 ఏళ్ల క్రితం పెండ్లి జరిగింది. ఇద్దరు కవలు ధ్రువకుమార్, ధ్రుతకుమార్(12) ఉన్నారు. ఆరేళ్ల నుంచి అనూష మానసిక పరిస్థితి బాగోలేకపోవడంతో దవాఖానలో చూపించారు. 4 ఏళ్ల క్రితం ఒకసారి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. 20 రోజులు క్రితం కరెంటు షాక్‌తో మరోసారి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. చికిత్స అనంతరం భర్త శ్రీనివాస్.. అనూషను తల్లిగారింటి వద్ద ఉంచాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 2 గంటల సమయంలో తండ్రి గొర్ర తిరుపతి నిద్రలేచి చూసేసరికి కనిపించలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఉదయం 4 గంటల ప్రాంతంతో ఇంటి సమీపంలోని వ్యవసాయబావిలో మృతదేహం కనిపించింది. తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లా అధికారులపై కేసు

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 20 : జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులపై కాగజ్‌నగర్ రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ మహేందర్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండీ ఆష్రఫ్‌పై గతంలో వచ్చిన ఫిర్యాదుపై అప్పటి జిల్లాస్థాయి అధికారులు తప్పుడు నివేదిక సమర్పించారు. దీని పై బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు అప్పటి అదనపు కలెక్టర్ రాజేశం(ప్రస్తుతం హైదరాబాద్‌లో తెలంగాణ హౌసింగ్ బోర్డులో విధులు), ఎస్సీ అభివృద్ధి అధికారి జీ సంజీవన్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కె సత్యనారాయణ (ప్రస్తుతం నిర్మల్ జిల్లా బీసీ అసిస్టెంట్ అభివృద్ధి అధికారిగా), ఇన్‌చార్జి మైనార్టీ అధికారి షేక్ మహేమూద్(ప్రస్తుతం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కో-ఆపరేటివ్ శాఖ ఆడిటర్), వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శ్రీనివాస్, నోడల్ అధికారి, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి జీ శ్రధర్(ప్రస్తుతం వరంగల్ ఇంటర్మీడియెట్ అధికారి)పై కేసు నమోదు చేసినట్లు, విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ చెప్పారు. కాగా, ఈ విషయంపై ఎస్పీతో పాటు డీఎస్పీకి ఫిర్యాదు చేశానని, వారు కిందస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు బాధితుడు తెలిపాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మాట్లాడుతున్న కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

- కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

పెంచికల్ పేట్, సెప్టెంబర్ 20 : చిరుధాన్యాలతో తయారుచేసిన పౌష్టికాహారం ఆరోగ్యానికి ఎంతో మేలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. మండలంలోని దరోగపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సిర్పూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణమాసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గర్భిణులు, బాలింతల కోసం ఉచితంగా అందిస్తున్న బాలామృతం, పాలు, కోడిగుడ్లు, మురుకులు, జొన్న గట్కా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషకాహారాన్ని వండి అందించాలని సూచించారు. చిరుధాన్యాలతో తయారు చేసే ఆహారంపై అవగాహన కల్పించారు. కొర్రలు, జొన్నలు, రాగి పిండి, బాలామృతం, కూరగాయలతో తయారుచేసిన వివిధ రకాల వంటకాలను డెమో నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్‌ను ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ హసీనా, అంగన్‌వాడీ టీచర్లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో భాస్కర్, జిల్లా కోఆర్డినేటర్ గోపాలకృష్ణ, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రవీణ్ నాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో ఆల్బర్ట్, సూపర్‌వైజర్లు కరుణ, పద్మ, శంకరమ్మ, షకీరా, అంగన్‌వాడీ టీచర్లు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల దినోత్సవ పురస్కారాలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 20 : జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు అక్టోబర్ 1న నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందించనున్నట్లు జల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు హైదరాబాద్‌లోని మలక్‌పేటలో గల నల్గొండ క్రాస్‌రోడ్డు బస్‌స్టాప్ సమీప దివ్యాంగుల సంక్షేమ భవనంలో ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులతో మంచిర్యాల డీఈవో యాదయ్య, ఉపాధ్యాయులు

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేత

హాజీపూర్, సెప్టెంబర్ 20 : హాజీపూర్ మండలం సబ్బెపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని 155 మంది విద్యార్థులకు శుక్రవారం మంచిర్యాల డీఈవో యాదయ్య చేతుల మీదుగా స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీ సుధారాణి స్వయంగా రూ.70 వేలతో ఈ యూనిఫామ్స్ సమకూర్చారు. వారంలో రెండు సార్లు ప్రత్యేక కార్యక్రమాల్లో ఉపయోగించుకునేలా విద్యార్థులకు నాలుగు విభాగాలుగా చేసి, నాలుగు రకాల రంగులతో సిద్ధం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి రమేశ్ శారధ, మంజుల, సత్యం, రాజశేఖర్, నాగప్రసాద్, ప్రసాద్ రావ్, కల్యాణి, జుబేదా, లక్ష్మి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

28న ఆర్ట్, క్రాఫ్ట్ మేళా

నస్పూర్, సెప్టెంబర్ 20 : సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ వర్క్‌షాపులో భాగంగా పర్యావరణ అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ ద్వారా విద్యార్థుల కోసం ఈ నెల 28న జిల్లాస్థాయి 'వ్యర్థం నుంచి అర్థం' అంశంపై ఆర్ట్, క్రాఫ్ట్ మేళా నిర్వహించనున్నట్లు మంచిర్యాల డీఈవో యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో ఈ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రిజిష్టర్ చేసుకున్న విద్యార్థులు ఈ 28న ఉదయం 9:30 గంటలకు సైన్స్ అధికారి మధుబాబుకు రిపోర్టు చేయాలని తెలిపారు.

మహిళ లకు కుట్టు మిషిన్లు

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 20 : పట్టణంలోని బీలీవర్స్ చర్చిలో బీకేఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు ఉచితంగా కుట్టు మిషిన్లను అందజేశారు. ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఆరీఫ్ హాజరయ్యారు. బీకేఎంఎస్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. మహిళలకు లిట్రసీ ఇండియన్ ట్రస్ట్ సహకారంతో సభ్యులు అందజేసే కుట్టు మిషిన్లతో ప్రతి మహిళా ఉపాధి పొంది కుటుంబాలను పోషించుకోవాలన్నారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్‌కుమార్, లక్షెట్టిపేట మండల ఫౌస్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బొడ్డు రవిజోసెఫ్, చర్చి ఫౌస్టర్ సతీశ్ డానియల్, మహిళలు పాల్గొన్నారు.

ప్రోత్సహించేందుకే మెరిట్ స్కాలర్ షిప్

శంకర్‌కు చెక్కు అందజేస్తున్న మందమర్రి జీఎం దేవేందర్

మందమర్రి, సెప్టెంబర్ 20 : ఉన్నతంగా చదువుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సంస్థ మెరిట్ స్కాలర్ షిప్ అందజేస్తున్నదని సింగరేణి మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ పేర్కొన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తండ్రులకు మెరిట్‌స్కాలర్ షిప్ చెక్కులను అందజేశారు. ఏరియాలోని ఎస్ అండ్ పీసీ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మద్దెల శంకర్ కూతురు మద్దెల పావని వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ ఐదో సంవత్సరం చదువుతున్నది. అలాగే సివిల్ డిపార్ట్‌మెంట్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్న పోలోజు రమేశ్ కొడుకు సందీప్ మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కాగా, శంకర్, రమేశ్‌కు రూ.10 వేల మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులను అందజేశారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ పోరాటంతోనే లాభాల వాటా

రెబ్బెన, సెప్టెంబర్ 20 : టీబీజీకేఎస్ యూనియన్ పోరాట ఫలితంగానే సింగరేణి కార్మికులకు లాభాలవాటాను ప్రభుత్వం ప్రకటించిందని బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు శుక్రవాం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి, జీఎంలకు వినతిపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం టీబీజీకేఎస్ ఎళ్లవేళలా ముందుండి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. లాభాలవాటా అందించే తేదీ కూడా ప్రకటించాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తుందని తెలిపారు. నాయకులు దారావత్ మంగిలాల్, మారిన వెంకటేశ్వర్లు, మాంతు సమ్మయ్య, ఓరం కిరణ్ ఉన్నారు.

నేడు, రేపు జోనల్‌స్థాయి స్పోర్ట్స్‌మీట్

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 20 : శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో శని, ఆదివారాల్లో అటవీ శాఖ కాలేశ్వరం జోన్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు డీఎఫ్‌వో శివ్ ఆశిష్ సింగ్ తెలిపారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో శుక్రవారం ఏర్పాట్లను జీఎం శ్రీనివాస్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అథ్లెటిక్స్, గేమ్స్, కల్చరల్ పోటీలు నిర్వహిస్తామని, కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ డీ ప్రభాకర్, ఎఫ్‌డీపీటీ(కవ్వాల్) శాంతారావు పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. భూపాలపల్లి, ములుగు, కుమ్రం భీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అటవీ శాఖ ఉద్యోగ క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. యేటా ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల ఎఫ్ఆర్వో రత్నాకర్‌రావు తెలిపారు. ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎం అరవిందరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్, సివిల్ ఎస్ఈ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

94 మందికి కంటి పరీక్షలు

దహెగాం,సెప్టెంబర్ 20 : శాంభవి ఐ విజన్ సెంటర్ లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి ఆధ్వర్యంలో చిన్నరాస్పల్లి చర్చిలో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 94 మందికి పరీక్షలు చేశారు. 27 మందికి కంటి శుక్లాలను గుర్తించి, నలుగురికి హైదరాబాద్‌లోని సరోజినీదేవి కంటి దవాఖానలో, మరో 23 మందికి బెల్లంపల్లిలోని లయన్స్ ఐ దవాఖానలో ఆపరేషన్ చేయించనున్నారు. అంజయ్య, నేత్రవైద్య నిపుణులు పాస్టర్లు డేవిడ్, డానియల్, ఆర్ఎంపీ రాజు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

పెంచికల్ పేట్, సెప్టెంబర్ 20 : మండలంలోని గుంట్లపేటలో కొద్ది రోజుల క్రితం ఎగువన కురిసిన వర్షాలకు పెద్దవాగు ఉప్పొంగి, పరివాహక పంటలు నీట, ఇసుకతో ముంపునకు గురికాగా, శుక్రవారం ఏఈవో శివకుమార్ రైతులతో కలిసి పరిశీలించారు. రైతుల వివరాలను సేకరించి, ఉన్నతాధికారులకు అందించనున్నటుల ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రమౌళి, రైతులు పాల్గొన్నారు.

మందమర్రిలో నార్కోటిక్ డాగ్ తనిఖీలు

మందమర్రి, సెప్టెంబర్ 20 : పట్టణంలోని విద్యానగర్, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శుక్రవారం ఎస్ఐ రాజశేఖర్ నేతృత్వంలో నార్కోటిక్ డాగ్ తనిఖీలు నిర్వహించారు. గంజాయి కేసుల్లో పాత నేరస్తులను లక్ష్యంగా చేసుకొని వారి ఇండ్లతో పాటు, పరిసరాలు, గంజాయి సేవించేందుకు అనువుగా ఉన్న ప్రదేశాల్లో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రవేశాలు ప్రారంభించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 20 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభించాలని విద్య, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంకుసాపూర్ వద్ద డైట్ కళాశాల భవనాన్ని శుక్రవారం సందర్శించారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలశ్రీ మాట్లాడారు. కొన్ని రోజుల క్రితం మంత్రి సీతక్క కళాశాల భవనాన్ని ప్రారంభించారన్నారు. కానీ, నేటికీ నేటికీ ప్రవేశాలు జరుపకుండా, అధ్యాపకుల నియామకం చేపట్టలేదని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ నాయకుడు భీం రావ్, డీవైఎఫ్ఐ నాయకురాలు శ్రావణి తదితరులున్నారు.

విజయవంతం చేయండి

కోటపల్లి, సెప్టెంబర్ 20 : జైనూర్‌లో ఆదివాసీ మహిళపై జరిగిన ఘటనకు నిరసనగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపు మేరకు శనివారం నిర్వహించనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేక శేఖర్ పిలుపునిచ్చారు. చెన్నూర్ ప్రాంత మండలాలు ఈ బంద్‌లో పాల్గొని, ఐక్యత పాటించాలని కోరారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా మాజీ సహాయ కార్యదర్శి సిడంక మాంతయ్య, కోటపల్లి మండలాధ్యక్షుడు బండి రమేశ్, చెన్నూర్ మండలాధ్యక్షుడు దెగ్గె జైలు, భీమారం మండలాధ్యక్షుడు తైనేని రవి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఫ్రెషర్స్ డే

బెల్లంపల్లి, సెప్టెంబర్ 20 : ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువు ప్రాముఖ్యత, విలువలపై విద్యార్థులకు అంజయ్య సమగ్రంగా వివరించారు. ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాలల ప్రిన్సిపాళ్లు అంజయ్య, స్వరూప, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారు తండాలో ఎస్ఈ పరిశీలన

జన్నారం, సెప్టెంబర్ 20 : మండలంలోని బంగారుతండాలో నెలకొన్న విద్యుత్ సమస్యపై విద్యుత్ శాఖ ఎస్ఈ ఎస్ శ్రావణ్‌కుమార్ బృందం శుక్రవారం సందర్శించింది. గ్రామస్తులు విద్యుత్ సమస్యను ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సూచన మేరకు వారు సందర్శించారు. ప్రస్తుతం గ్రామంలోని సమస్యలను వారంలోగా, పొలాల్లో ఉన్న వాటిని వరికోతలైన తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు. డీఈ ఎండీ కైసర్, ఏడీఈ టెక్నికల్ బీ తిరుపతి, ఏడీఈ లక్షెట్టిపేట ఎం ప్రభాకర్, ఏఈ ఎం లచ్చన్న, రైతుల, ప్రజలు పాల్గొన్నారు.

భూమి పరిశీలనకు గిరిజనులు

జన్నారం, సెప్టెంబర్ 20 : కవ్వాల్ టైగర్ రిజర్వ్‌డ్ అడవుల్లోని మల్యాల, అలీనగర్, దొంగపెల్లి గిరిజనుల తరలింపునకు కేటాయించిన ప్రభుత్వ భూమిని పరిశీలించేందుకు ఆ గూడేలకు చెందిన 50 మందిని తీసుకెళ్లినట్లు ఎఫ్ఆర్వో సుష్మారావు తెలిపారు. గుడిపేట సమీపంలోని బుగ్గగట్టు హనుమాన్ గుడి ప్రాంతంలో గలని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. వారి వెంట ఎఫ్ఎస్‌వో కిరణ్మయిజ్యోతి, ఎఫ్‌బీవోలు భోజనాయక్, శ్రావన్, కృష్ణమూర్తి, ఎన్‌జీవోలు ఎల్లం, వెంకట్, టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్, మూడు గ్రామాల గిరిజనులున్నారు.

మర్యాదపూర్వకంగా మెలగాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 20 : ఆర్టీసీ బస్సుల్లో, బస్టాండ్లలో ప్రయాణికులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలని ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ సూచించారు. శుక్రవారం ఆర్టీసీ మర్యాద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రయాణికులకు పూలు అందజేశారు. ఈ మర్యాద దినోత్సవాన్ని డిపోలో ప్రతినెలా మూడో శుక్రవారం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇసుక తరలిస్తే చర్యలు

పనులు పరిశీలిస్తున్న ఏడీ గంగాధర్, తహసీల్దార్ రామ్మోహన్‌రావు

రెబ్బెన, సెప్టెంబర్ 20 : రెబ్బెన మండలంలోని వాగుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడీ గంగాధర్, రెబ్బెన తహసీల్దార్ రామ్మోహన్‌రావు హెచ్చరించారు. నంబాల దారిలో వాగుపై ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్ సమీపం నుంచి అక్రమంగా ఇసుక, మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం జేసీబీతో కందకాలు(స్టెంచ్‌లు) ఏర్పాటు చేసిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రేమ్‌కిరణ్ ఉన్నారు.

విషజ్వరంతో మహిళ మృతి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 20 : తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామానికి చెందిన దుర్గం రాజ్యలక్ష్మి (21) జ్వరంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజ్యలక్ష్మికి మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో స్థానికంగా ఓ ఆర్ఎంపీతో ఇంజక్షన్ తీసుకున్నది. అదే రోజు రాత్రి టాన్సిల్స్ రావడంతో సొంతంగా చికిత్స చేసుకున్నది. గురువారం రాత్రి విపరీతంగా జ్వరం, ఒళ్లు నొప్పులు ఎక్కువయ్యాయి. దవాఖానకు వచే చందుకు సదుపాయం లేకోవడంతో శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానకు ఆటోలో తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వెల్లడించారు. రాజ్యలక్ష్మికి ఇద్దరు కొడుకు సాత్విక్ (3), శ్రీహాన్ (10 నెలలు) ఉన్నారు. భర్త శ్రీకాంత్‌తో గొడవలు జరగడంతో రెండేండ్ల నుంచి దూరంగా ఉంటున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 20 : జన్కాపూర్ జడ్పీ సెకండరీ పాఠశాలలో శుక్రవారం అండర్-17, 14 బాల బాలికల జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జి డీఈవో ఉదయ్ బాబు ప్రారంభించారు. 100 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీన రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రావు, మధుసూదన్, సాగర్, శారద తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో జీఎం సీపీపీ పర్యటన

రెబ్బెన, సెప్టెంబర్ 20 : బెల్లంపల్లి ఏరియాలో శుక్రవారం కార్పొరేట్ జీఎం(ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు) రమేశ్ పర్యటించినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. ఖైర్‌గూడ ఓసీపీ సందర్శించి, బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై అడిగి తెలుసుకున్నారు. ఉల్లిపీట, డోర్లి గ్రామాలకు వెళ్లే మార్గంలో వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను, వెస్ట్ వ్యూ పాయింట్ నుంచి ఖైర్‌గూడ ఓసీపీ పని స్థలాలు పరిశీలించారు. ఏరియా జీఎం శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, పీవో ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, పీఈ వీరన్న, మేనేజర్ శంకర్ ఉన్నారు.

విజయవంతం చేయాలి

కాసిపేట, సెప్టెంబర్ 20 : జైనూర్ మండలంలో ఆఘాయిత్యానికి గురైన మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ సేన కాసిపేట మండలాధ్యక్షుడు మడావి వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆదివాసీ సంఘాలు, అనుబంధ సంఘాలు, ఆదివాసీ సేన నాయకులు, ఆదివాసులు పాల్గొనాలని కోరారు. వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు, కళాశాలలు, అందరూ సహకరించాలని కోరారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మాట్లాడుతున్న యాదగిరి శేఖర్‌రావు

జన్నారం, సెప్టెంబర్ 20 : పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన యాదగిరి శేఖర్‌రావు కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి తవంతుగా కృషిచేస్తానని పేర్కొన్నారు. అందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తిని కాబట్టి ముందుగా మండల పట్టభద్రులందరూ మద్దుతు తెలిపి, మొదటి ప్రధాన్యతా ఓటు వేయాలని కోరారు.

ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 20 : జాతీయ ఆరోగ్య పథకం కింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్, పారామెడికల్ సహాయ సిబ్బంది ఉద్యోగాలను ప్రధానమంత్రి జన్ మన్ కింద పీవీటీజీ అభ్యర్థులతో ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగాల భర్తీ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో తుకారాం భట్‌తో కలిసి అభ్యర్థుల అర్హత ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 స్టాఫ్ నర్సు, 5 ల్యాబ్ టెక్నీషియన్, 6 పారామెడికల్ సహాయ సిబ్బంది పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలి

జైపూర్, సెప్టెంబర్ 20 : ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం డిప్యూటీ కలెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 95వ బూత్‌లో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను శుక్రవారం స్థానిక తహసీల్దార్ వనజారెడ్డితో కలిసి పరిశీలించారు. పారదర్శకంగా, వేగంగా ఈ నెల 26వ తేదీలోగా సర్వే పూర్తిచేయాలని సిబ్బందికి సూ